


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 14 జూలై 2025 12 పేజీలు


### వరద కాలువ భూములపై

# అక్రమార్కుల కన్ను

- కబ్జా చేస్తున్న పట్టించుకోని అధికారులు
- భూ ఆక్రమణలపై ఇరుశాఖల స్పందన కరువు



**సూర్య మల్యాల**

మండలంలోని వరద కాలువ భూములపై అక్రమార్కుల కన్ను పడింది. ఖాళీగా ఉన్న వరద కాలువ భూములను చదును చేసుకుంటూ కబ్జాకు గురి అవుతున్న సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదు. సర్వపూర్, బల్వంతపూర్, ముత్యంపేట గ్రామ శివారులో గల ఒక క్రషర్ సమీపంలో ఉన్న వరద కాలువ భూమిని కొంతమంది అక్రమా ర్కులు చదును చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకున్న లష్కర్ కబ్జా చేస్తున్న పని వద్ద స్థలాన్ని నిలుపుదల చేశాడు.. ఆ భూమిని చదును చేస్తున్న వ్యక్తులు ఎవరనేది ఆరా తీయకపోవడంతో తిరిగి రెండు రోజుల్లోనే భూమిని చదును చేసే పనులు ప్రారంభమయ్యాయి. అయినా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడక పోవడంపై పలు (మిగతా 2లో)





### ఇందిరమ్మ ఇండ్ల పేరుతో

# మట్టి దోపిడీ

- తగ్గిన ఇసుక ధర పెరిగిన మట్టి ధర
- పేదలను దోచుకుంటున్న మట్టి మాఫియా

**సూర్య ఎలిగేడు**

ఇళ్ళు లేని నిరుపేదలకు నీడ కలిపించాలనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తే కొంత మంది మట్టి దోపిడీ కి పాల్పడుతూ విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లాభం చేకూరే విదంగా ఇసుక ధరణు రూ. 3000 నుండి రూ. 1200 వరకు ఇసుక ధరను తగ్గించడంతో పాటు ఇటుకను పేదలకు అందుబాటులో ఉండే విదంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అందరు తో మాట్లాడి కృషి చేస్తున్నాడు. పేదలకు లబ్ది చేకూరెందుకు అహర్నిశలు (మిగతా 2లో)

### పోలీస్‌ల వేధింపులతో

# శ్రవణ్ ఆత్మహత్య

- మహిళా పిఎస్ సీఐపై కేసు నమోదు



**సూర్య, చొప్పదండి**

చొప్పదండికి చెందిన కడారి శ్రవణ్ కుమార్ కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ వేధించారంటు ఆత్మహత్యకు పాల్పడ్డ కేసులో కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలత పై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండి కి చెందిన కడారి శ్రవణ్ కుమార్ కరీంనగర్ రురల్ తహసీల్దార్ ఆఫీస్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తుంటాడు. కరీంనగర్‌కి చెందిన అతని భార్య కడారి నీలిమ (మిగతా 2లో)

### మేడిగడ్డ బ్యారేజీ తో సంబంధం లేకుండా

# రైతులకు సాగు నీరు ఇవ్వచ్చు

- నీళ్లు ఇవ్వడం చేతకాకపోతే కేసీఆర్ కు కాళేశ్వరం అప్పగించండి
- కమిషన్లు, కంపు మాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**సూర్య-గోదావరిఖని:**

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలను రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉందని, మేడిగడ్డ బ్యారేజీ తో సంబంధం లేకుండా కన్నెపల్లి పంప్ హౌస్ నుండి నీరు ఇవ్వవచ్చునని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు అదివారం రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించే అవకాశాలు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ను బదనాం చేయాలని ఒకే ఒక్క ఆశయంతో అన్న దాతలను గోస పెట్టడం(మిగతా 2లో)



### ఇందిరమ్మ ఇళ్ళ పేరిట

# అక్రమంగా మట్టి, ఇసుక దోపిడీ

- వాహనాలకు బ్యానర్లు కట్టి దర్జాగా రవాణా
- 10 మట్టి త్రవ్వే యంత్రాలు, వాహనాలు సీజ్
- అక్రమ మట్టి, ఇసుక రవాణాపై కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- కేసులు నమోదు చేసిన వేములవాడ ఆర్డిఓ

**సూర్య, వేములవాడ**

2లో



# మేడిగడ్డ బ్యారేజీ తో సంబంధం లేకుండా రైతులకు సాగు నీరు ఇవ్వచ్చు

(మొదటి పేజీ తరువాయి)

సరికాదని అన్నారు. రైతాంగానికి సాగు నీరు అందించేందుకు కాళేశ్వరం జోన్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులకు నీళ్లు ఇవ్వడం చేతకాకపోతే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగిస్తే మూడు రోజుల్లో సాగునీరు అందించి చూపిస్తారని స్పష్టం చేశారు. ఇప్పటికీ రైతులు రెండు పంటలు నష్టపోయారని, మళ్లీ తెలంగాణ రైతులకు 2014 కంటే ముందు ఉన్న పరిస్థితులు రాబోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గోదావరి ఎగువన నీళ్లు లేవని, ఎస్సారె-స్పీ, మానేరు లో కూడా నీళ్లు లేవని, ఇప్పుడు రైతులకు ఏకైక దిక్కు కాళేశ్వరం ప్రాజెక్టు అనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా గమనించాలని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సూచించారు. కన్నేపల్లి పంప్ హౌస్ వద్ద దాదాపు 7 లక్షల క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉందని, దీంతో రైతులకు సాగునీరు కష్టాలు తీరుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం తిరోగమనంలోకి వెళుతుందని, మూర?పు పాలనలో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు, కంపు మాటలతో కాలం వెళ్లదిస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి, నీళ్ల మంత్రి అజ్ఞానంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరవాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, నడిపెల్లి మురళీధర్ రావు, పి.టి.స్వామి, పెంట రాజేష్, బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, చెలుకలపల్లి శ్రీనివాస్, అచ్చే వేణు, నూతి తిరుపతి, ఇంజపూరి నవీన్, జిట్టవేన ప్రశాంత్, ఇరుగురాళ్ల శ్రావణ్, బుర్ర వెంకటేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరు తో మట్టి దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

పని చేస్తుంటే మరో వైపు ఎలిగేడు మండలం లోని పలు గ్రామాల్లో మట్టి మాపియా తయారై కొందరు అధికార పార్టీ నాయకులమంటూ విచ్చలవిడిగా అధికారుల కళ్ళు గప్పి రాత్రింబవళ్లు మట్టి సరఫరా చేస్తున్నారు.గతం లో ఒక ట్రాక్టర్ ట్రిప్పు రూ. 400 లభించే మట్టిని ప్రస్తుతం రూ. 700-800 వసూలు చేస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విదంగా ఒక పేద కుటుంబం ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటే ఆ ఇంటికి 50-60 ట్రిప్పులు అవసరం పడితే దీనికి రూ. 50,000 మట్టికి పోతే పేదవాడు ఇళ్ళు నిర్మించు కోవడం ఎలా అని లబ్ధిదారులు వాపోతున్నారు. 25 కిలోమీటర్లు ఉన్న ఇసుకకు రూ.1200 ఐతే ఒకటి - నుండి 2 కిలోమీటర్ల మట్టికి రూ. 800 తీసుకోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం వల్ల కొంత మంది దళారుల అవతారమేత్తి ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు సుమారు రూ. 400 వరకు లబ్ది పొందుతున్నారు. ఎప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ గృహాల మట్టి కోసం నిర్ణీతమైన ధరను నిర్ణయించి మట్టి మాపియా ను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి హేయమైనది

**సూర్య, వీణవంక**

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి హేయమైనదని హుజురాబాద్ నియోజకవర్గ మల్లన్న టీం వైస్ ఇంచార్జి, కొండపాక మున్నూరు కాపు జనరల్ సెక్రెటరి దాట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. బిసిల కొరకు గలమెత్తిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని క్యూ న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలీస్ శాఖ కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య కరీంనగర్/రామడుగు**



గోల్డెన్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ కరీంనగర్ ఆధ్వర్యంలో రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన సుమారు 200 మంది వైద్య శిబిరానికి హాజరు కాగా డాక్టర్ జాడి సురేష్ నేతృత్వంలో వైద్య సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేశారు. గుండె, బిపి, తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మెరుగైన ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. హాస్పటల్ మేనేజింగ్ పార్ట్నర్స్ వడియాల సాయి చరణ్ రెడ్డి, దినాకర్ లు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని సంకల్పంతో గోల్డెన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తమ ఆసుపత్రి లో 24 గంటల పాటు అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చిలుముల రజిత ప్రభాకర్, తాజా వార్డ్ మెంబర్ తోట నాగరాజు, జాడి లక్ష్మి నారాయణ, రామ్ రెడ్డి, వద్నాల వినయ్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ పాఠశాలలో 2003-04 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం హుజురాబాద్ సాయి కన్వెన్షన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రెండు దశాబ్దాల క్రితం చదువుకున్న బాల్యమిత్రులు కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము ఏ ఏ హొదాల్లో ప్రస్తుతం ఉన్నామో ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. విద్యాభ్యాసం చేసే సమయంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసు కున్నారు. తమ అభివృద్ధి కోసం కృషి చేసిన అప్పటి ఉపాధ్యాయులను, సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, ప్రతాప రెడ్డి, వేణు గోపాల్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, విజ్ఞాన్, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు పిల్లల వైద్యులు, నేత్ర వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్యులు డాక్టర్ రవి వర్మ, విజేత హాస్పిటల్స్ నిర్వాహకుడు దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సిబ్బంది అనిల్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 21న హుజురాబాద్ లో మెగా జాబ్ మేళా

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణంలో ఈనెల 21వ తేది సోమవారం సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా జరగనుందని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాకు హుజురాబాద్ ప్రాంతంలోని నిరుద్యోగ యువతి, యువకులు హాజరై దరఖాస్తు చేసుకోవాలని, 70 సాఫ్ట్ వేర్ కంపెనీలు, ఇతర కంపెనీలు జాబ్ మేళాకు హాజరు అవుతాయని ఆయన తెలిపారు. ఈ గ్రాండ్ జాబ్ మేళాలో 3000 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రాంతంలోని పదవ తరగతి నుండి పీజీ వరకు చదివిన నిరుద్యోగ యువతి, యువకులు హాజరుకావాలని ఆయన కోరారు.


## పాస్ పోర్ట్ పోయినది

నా యొక్క పాస్ పోర్ట్ నం T8969828 కలది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామం నుండి జగిత్యాల వస్తుండగా మార్గమధ్యంలో పాస్ పోర్ట్ పోయినది దొరికిన వారు ఈ నెంబర్‌కి కాల్ చేసి అప్పగించగలరు.

**పిట్టల శ్రీకాంత్ S/o లక్ష్మిరాజం**
**M/o మల్లవ్వ**
**H no. 4-58/8**
**గ్రామం: చెప్యాల**
**మండలం: కొడిమ్యాల**
**జిల్లా: జగిత్యాల,**
**పిన్ కోడ్ 505501**
**తెలంగాణ.**
**ఫోన్ 99538 42759**



## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## వరద కాలువ భూములపై అక్రమార్కుల కన్ను

(మొదటి పేజీ తరువాయి)

అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వరద కాలువ నిర్మాణ సమయంలో రైతుల వద్ద నుండి రెవిన్యూ అధికారులు మొత్తం 400 మీటర్లు వెడల్పుతో స్థలాలను సేకరించారు.వరద కాలువ మధ్య నుండి ఎడమవైపు 200 కుడివైపు 200 మీటర్ల వెడల్పుతో వరద కాలువ తవ్వి ఇరుపక్కల మొరం పోశారు.. వరద కాలువ భూమిని చదును చేసే వ్యక్తులు మాత్రం దారికి వదిలిపెట్టి పూర్తిగా కబ్జా చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. భూ కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై ఇటు ఇరిగేషన్ శాఖ అటు రెవెన్యూ శాఖ అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరద కాలువ భూమిని కబ్జాకు గురి చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని వరద కాలువ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోలీస్ ల వేధింపులతో శ్రవణ్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

, కరీంనగర్ డిపో నందు కండక్టర్ గా పని చేస్తుంది. గత మే నెలలో శ్రవణ్ భార్య కరీంనగర్ మహిళా స్టేషన్లో అతని భర్త శ్రవణ్, అత్త మామలు, అక్క వనజ లపై గృహహింసతో పాటు వరకట్న వేధింపుల కేస్ నమోదు చేసింది.ఈ కేస్ విచారణలో భాగంగా శ్రావణ్ ను పోలీస్ స్టేషన్ కి పిలవగా మనస్తాపానికి గురైన శ్రావణ్ ఈ నెల 7 న చొప్పదండి లో పురుగుల మందు తాగి కరీంనగర్ సన్ రైజ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి కడారి నర్సింగం పిర్యాదు మేరకు మృతుని భార్య నీలిమ, ఆమె తల్లి, ఆమె తరపున స్టేషన్ కి వచ్చిన మధ్యవర్తులతో పాటు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పై కేస్ నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పేరిట అక్రమంగా మట్టి, ఇసుక దోపిడీ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ మట్టి, ఇసుక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ రూరల్ మండలంలోని కొడి ముంజ అనుపురం గ్రామ పరిసరాల్లో అక్రమ రవాణా చేస్తున్న 10 మట్టి త్రవ్వే యంత్రాలు, వాహనాలను వేములవాడ ఇంచార్జి ఆర్డిఓ రాధాబాయి ఆదివారం సాయంత్రం సీజ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు అని బ్యానర్ తో అక్రమంగా తరలిస్తున్న మట్టి 4 టిప్పర్లు 2 ట్రాక్టర్లు 2 జెసిబి లు 2 హిటాచి యంత్రాలను వేములవాడ ఆర్డిఓ రాధాభాయి సీజ్ చేసి వారి పై కేసులు నమోదు చేశారు. జిల్లాలో ఎవరు అనుమతి లేకుండా అక్రమ మట్టి మరియు ఇసుక రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మకం

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్**

**సూర్య, గంభీరావుపేట**

బీసీలకు న్యాయం చేసేందుకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం చారిత్రాత్మకమని గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి,



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి ఏఎంసీ డైరెక్టర్లు ఎడబోయిన ప్రభాకర్, కోటలింగం గేరిగంటి రాజనర్సు నాయకులు శంకర్ బాలయ్య మల్లయ్య నర్సింలు లచయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**- మా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం**

మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ నాయకులు మా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వేములవాడలో 'కలివి' మూవీ టీమ్ సందడి

**- శ్రీబద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పణ**

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలో కలివి మూవీ టీమ్ సందడి చేశాడు. ఏ.ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై నిర్మితమై త్వరలో విడుదల కాబోతున్న పక్క ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మూవీ కలివి వనం టీం సభ్యులు ఆదివారం కలిసి ఆషాడ మాసం సందర్భంగా శ్రీబద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రాజు నరేంద్రతో పాటు హీరోయిన్ మాట్లాడుతూ మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిల నిర్మాణ సారథ్యంలో గ్రామీణ నేపథ్యంతో పాటు చిన్నారులే ఇతివృత్తంగా తీసిన ఈ సినిమా త్వరలోనే విడుదల కాబోతుందని, ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ గా, చిన్నారులను ఆకట్టుకునేలా ముందుకు వస్తున్న ఈ సినిమాను ప్రజలందరూ ఆదరించాలని కోరారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మీ అమ్మవారికి దిష్టికుంభం

**-బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహాలక్ష్మీ అమ్మవారికి దిష్టికుంభం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలు హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థం రాజు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నీలం శేఖర్, కందుల క్రాంతి, నీరటి మల్లేశం, క్రుపాల్,గణేష్, పోతు అనిల్, కుమార్, సందీప్,సాయి,పవన్, హరీష్,రాకేష్,శ్రీనివాస్,నాగరాజు,& ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## రాజన్న ఆలయ దేవస్థానంలో వనమహోత్సవం

**సూర్య, వేములవాడ**



దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వు ల మేరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం కార్యనిర్వహణాధికారి రాధాబాయి ఆధ్వర్యంలో యావన్మంది సిబ్బంది కలిసి వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానంకు సంబంధించిన గురవయ్యనగర్ సమీపంలో గల భూమిలో వివిధ రకాల చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారితో పాటు కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వా హక ఇంజనీర్, సహాయక ఇంజనీర్, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిపోయిన గొర్రెల మంద అప్పగింత

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో ఎస్సై బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రుద్రంగి బస్టాండ్ ప్రాంతంలో గొర్రెల మంద కనిపించగా గొర్రెల మంద వెంబడి కాపరి ఎవరు లేకపోవడంతో గొర్రెల మంద తప్పి పోయిందని గమనించిన ఎస్సై శ్రీనివాస్ వాటిని ఆపి గొర్రెల మంద యజ మాని వివరాలు తెలుసుకొని వాటిని యజమాని అయిన గెంటే మల్లయ్యకు అప్పగించడం జరిగిందన్నారు. సుమారు గొర్రెల విలువ 6 లక్షలు ఉంటుం దని గొర్రెలు యజమాని గెంటి మల్లయ్య తెలిపారు. తన గొర్రెలను అప్పగి ంచిన ఎస్సై బి. శ్రీనివాస్, పోలీసులకు యజమాని మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల ఆశ్రమ దేవాలయ కమిటీ ఎన్నిక

**సూర్య సిరిసిల్ల టౌన్**



గురుకులాశ్రమ హనుమాన్ దేవాలయం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ నూతన అధ్యక్షులుగా ఏనుగుల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా చిటికెన శ్రీనివాస్, కోశాధికారిగా ఏనుగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బూట్ల సతీశ్, అన్నల్ దాస్ రామ్ బాబు,సహాయ కార్యదర్శిగా చింతకింది మల్లికార్జున్,ప్రచార కార్యదర్శిగా వెంగళ భాస్కర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక పట్ల కమిటీ సభ్యులు,వార్డు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## ఆషాడ మాస వనభోజనాలు



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ సీతారామాలయ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోకల వేణుగోపాల్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఆషాడ మాస వనభోజన కార్యక్రమాన్ని ఆదివారం రోజున ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల సమేతంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక కేంద్రంలో చౌదరిపల్లి గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన మహిమగల శివాలయంలో స్వామివారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ బాలాజీ దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం అల్పాహారం,భోజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. అదేవిధంగా శ్రీ సీతారామ ఆర్యవైశ్య వార్డు మహిళా సంఘానికి చేపూరి జమున భర్త బుచ్చయ్య వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మట్టి పాలవుతున్న మంచినీరు

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంచినీరు పైపులైన్ లీకేజీ కారణం గా రోడ్డు వెంబడి వృథాగా పోతోంది. తాగునీటికి ప్రజలు అవస్థలు పడుతుంటే చాలా రోజుల నుండి పైపులైన్ లీకేజ్ కి అధికారులు మరమ్మతులు చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పైపులైన్ లీకేజ్ కి మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**సూర్య రుద్రంగి**

మండలకేంద్రానికి చెందిన దాసరి భూమేష్ అనే యువకుడు గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా మృతుడు భూమేష్ ది నిరుపేద కుటుంబం కావడం ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయింది. విషయం తెలుసుకున్న 2000-2001 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు భూమేష్ కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం మృతుడి భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అందరితో కలివిడిగా ఉంటూ పలకరించే భూమేష్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. భూమేష్ ది నిరుపేద కుటుంబమని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని అలాగే దాతలు ముందుకు వచ్చి భూమేష్ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడప వేణు, బైరెడ్డి నరేష్, అల్లూరి గంగారెడ్డి, మరిగడ్డ నరేష్, అంబటి శ్రీధర్, కాదాసు మహేందర్, లంక దాసరి శ్రీనివాస్, దరిపెల్లి రవి, కాదాసు లక్ష్మణ్ రాణవేణి సందీప్, తర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మగడ్డలో ఘనంగా పోచమ్మ బోనాల జాతర

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల విద్యానగర్ మైసమ్మగడ్డ కాలాని వాసులు ఆదివారంగ్రామ దేవతలైన పోచమ్మకు బోనాలు సమర్పించిన మహిళలు పాడి పంట, కుటుంబాలను చల్లగా చూడాలని, సమృద్ధిగా వర్షాలు కురువాలని, సమాజం ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు చేశారు. విద్యానగర్ మైసమ్మ గడ్డ కాలనీ వాసుల బోనాలను ఇంటిఇంటికి వెళ్లి డప్పు చప్పుళ్లతో ఎదుర్కొని వచ్చి బోనాలతో మహిళలు ఒక చోట చేరి సామూహికంగా మిషన్ కాంపౌండ్, అన్నపూర్ణ చౌరాస్తా మీదుగా పోచమ్మ గుడికి మహిళల నృత్యాలతో, ఆట పాటలతో చేరుకొని పోచమ్మకు బోనాలు సమర్పించారు. అనంతరం మైసమ్మ, లక్ష్మీ మాతలకు ఓడిబియ్యం పోసి, చీర, సారె పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర సురేందర్, కటారి చంద్ర శేఖర్ రావు, ఎన్నం నర్సింహా రెడ్డి, మోటల కృష్ణ, రాజేందర్, మల్లారెడ్డి, ఎన్నం కిషన్ రెడ్డి, సత్యం పంతులు, కాశెట్టి తిరుపతి, మురళి,గోపు రాజేష్, బీరుపూర్ శేఖర్, సత్యనారాయణ గౌడ్, చుక్కవేణు, మంత్రి వేణుగోపాల్,రాజేశ్వర్ రావు, ఎన్నం మధుకర్ రెడ్డి, ఓంప్రకాష్, కిట్టు,కరెంట్ శంకర్, చిన్నారెడ్డి, తిరుపతి,కాశెట్టి శ్రీధర్, బొడ్డు మల్లయ్య, రాజేందర్ రావు, గంగాధర్, ధర్మేందర్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టు యూనియన్ నాయకులకు సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా శాఖ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గాన్ని ధరూర్ క్యాంపు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. హౌసింగ్ బోర్డ్ గ్రౌండ్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, ఉపా ధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, చింతల నరేష్ తదితరులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కా రంలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, తొగటిగంగా ధర్, కొత్త ప్రభాకర్, గాలి పెల్లి శేఖర్ గౌడ్, సునీల్ విట్టల్, రాజేష్, సాగర్ సుధాకర్ రావు, బెజ్జంకి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**విశ్వకర్మ సత్సంగ్ ఆధ్వర్యంలో....**

గురు పౌర్ణమి పురస్కరించుకొని విశ్వకర్మ సత్సంగ్ ఆధ్వర్యంలో స్థానిక పురాణపేట సత్సంగ్ భవనంలో జర్నలిస్టు నాయకులను ఘనంగా సన్మానించారు. విశ్వకర్మ భగవానునికి పూజలు చేసిన అనంతరం సత్సంగ సభ్యులు జర్నలిస్టు యూనియన్ నాయకులను శాలువాతో సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్సంగ్ అధ్యక్షులు వంగల భాస్కర్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ సత్యం, మాజీ కౌన్సిలర్ మూలస్తం రాజేందర్, సభ్యులు తొగటిగంగాధర్, వంగల మురళి, రంగు రాజయ్య, తుమ్మనపల్లి గంగాధర్, శ్రీపాద నరేష్, వడకాపురం శ్రీనివాస్, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన మగువల గోరింటాకు ముచ్చట్లు

**సూర్య జగిత్యాల అర్బన్**



ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ప్రధాన అడ్మిన్ అయిత అనిత అధ్వర్యంలో ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కవయిత్రుల మగువల మైదాకు ముచ్చట్ల కార్యక్రమం ఆద్యంతం ముచ్చటగా కొనసాగింది. ఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ ఆషాడ మాసాన మహిళలు, పిల్లలు గోరింటాకును పల్లె ప్రాంతంలనుండి తెచ్చుకొని చేతుల్లో వివిధ అకృతులతో అలంకరించకొని ముచ్చటగొల్పే పండుగా అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, రుంద్రంగి రమాదేవి, సవిత కంకటి, ఆరవ లక్ష్మీ, బద్రి రేఖ, బాలే శోభ, మద్దెల ప్రభాకర్, గుండేటి రాణి, బుర్ర శ్యామల, బోగ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## తదియ పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆషాడ మాసం, కృష్ణ పక్షం, తదియ పర్వదినం సందర్భంగా జగిత్యాలలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం అని, ఆదివారం హిందూ సాంప్రదాయ ంలో సూర్య భగవానుని (సూర్యుని) కి అంకితమైన పవిత్రమైన రోజు, ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ &ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టి గట్టు రాజేందర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్ శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, సత్యనారయణ, శ్రీనివాస్, సంతోష్, ప్రవీణ్, రమేష్,అర్చకులు చిలకముక్కు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సామాజిక వర్గ సమావేశాన్ని విజయవంతం చేయండి


**సూర్య ధర్మపురి**

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ బీసీ సామాజికవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. రాష్ట్రంలో కులగణన చాలా పకడ్బందీగా చేయడం జరిగిందని, ఇది దేశానికే ఆదర్శంగా వారు పేర్కొన్నారు. దీన్ని హర్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేసే విధంగా ఈ నెల17 న స్థానిక ఎస్ హెచ్ గార్డెన్స్లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సామాజిక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు రాములు గౌడ్, భీమ సంతోష్, బుగ్గారం మండల అధ్యక్షులు సుభాష్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజేష్, పట్టణ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, కాసర్ల ప్రవీణ్ గౌడ్, మురళి గౌడ్, మాజీ ఎంపిటిసి కడారి తిరుపతి, పూసల తిరుపతి, పురం శెట్టి వెంకటేష్, బుగ్గారం మండల యూత్ ప్రెసిడెంట్ గౌతమ్, మండల బీసీ సంఘ అధ్యక్షులు నిరటి రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ కుంట సుధాకర్, సిపతి సత్తెన్న తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

**- సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరిం చారు.ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ ,సంరక్షణ చట్టం పై అవగా హన సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణం, మల్యాల ,ధర్మపురి, గొల్లపల్లి, పెగడపల్లి, సారంగపూర్, మండలా లకు చెందిన వృద్ధ తల్లిదండ్రుల నిరాదరణ కేసుల్లో కొడుకులకు,కోడళ్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాశ్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యద ర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జలజ, పద్మ, లక్ష్మీ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం అని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. ఆదివారం జగిత్యాల అర్బన్ కాలనీ రెసిడెన్సీ వెల్ఫేర్ సొసైటీ వారి పోచమ్మ తల్లి బోనాల పండు గలో పాల్గొని బోనం ఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లి కృపా కటాక్ష ప్రజలందరిపై ఉండాలని కోరుకు న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అవరి శివ కేసరి బాబు, నాయకులు అనురాధ, హరీష్, గంగారెడ్డి, సొసైటీ అధ్యక్షులు గూడూరి రాజు, ఉప అధ్యక్షులు సిరికొండ చంద్రయ్య, సొసైటీ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నగర్ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో గల శ్రీనగర్ కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటికో బోనం చొప్పున మహిళలు డప్పు చప్పుల మధ్య బోనాలు ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. బోనాల పండుగ మహెూత్సవానికి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సతీమణి రాధిక సంజయ్ హాజరై బోనాల పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, గౌరవఅధ్యక్షులు వావిలాల గంగాధర్ అధక్షులు పసుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి శేఖర్ గౌడ్, కోశాధికారి సిరిమల్లె నరసయ్య కాలనీ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలి

**- హై కోర్ట్ జడ్జి లక్ష్మణ్**

**సూర్య ఓదెల**



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర హై కోర్టు జడ్జి , పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే లక్ష్మణ్, హై కోర్టు జడ్జీలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రారంభించారు.రాష్ట్ర హైకోర్టు జడ్జిల కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, సుల్తానా బాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరు పతి రెడ్డిలు స్వాగతం తెలుపగ పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.రాష్ట్ర హై కోర్టు జడ్జి పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడు తూ, ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పడటం చారిత్రా త్మక అంశమని, దీని వల్ల ప్రజల సత్వర న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయ వ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని , న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు.న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమాంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు.న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రాని కి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులను, రాష్ట్ర హైకోర్టు జడ్జి లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ పథకాల అమలులో జాప్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెద్దపల్లిలో అర్హులకు చేరడం లేదని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి సహాయ కార్మిక అధికారి తీరు వల్ల కార్మికులకు ప్రమాద మరణ ప్రయోజనం,సాధారణ మరణ ప్రయోజనం,పెళ్లి కానుక,ప్రసూతి ప్రయోజనం వంటివి అందడం లేదని ఆయన ఆరోపించారు.గతంలో ఆన్‌లైన్ ప్రక్రియ నిలిచిపోయినా,మంథని,గోదావరిఖని ఏఎల్ఓలు తిరిగి ప్రారంభించి పెండింగ్ వివరాలను బోర్డుకు పంపగా,పెద్దపల్లి ఏఎల్ఓ హేమలత మాత్రం నిర్లక్ష్యం వహించారని కైలాసం మండిపడ్డారు. లేబర్ కార్డుల జారీలోనూ,ఇతర పథకాల అమలులోనూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రశ్నించే వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారని ఆరోపించారు.కార్మికులకు న్యాయం జరగాలంటే పెద్దపల్లి ఏఎల్ఓ హేమలతను తక్షణమే బదిలీ చేయాలని కైలాసం డిమాండ్ చేశారు.డిమాండ్లు నెరవేరకపోతే నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కండే కరుణాకర్,రాజారామ్ లు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ని కలిసిన సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ఆదివారం సింగరేణి సిఎండి నేనావత్ బలరాం నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఒడిశాలో సింగరేణి ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు లో బొగ్గు ఉత్పత్తి పై సిఎండి బలరాం నాయక్ కేంద్రమంత్రి కి వివరించారు. నైనీ బొగ్గు బ్లాక్ ఉన్న అంగూల్ జిల్లాలో సింగరేణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు, ఈ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆహ్వానించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..!

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లోని జూల పల్లి గ్రామం లోని మూర్తి విద్యాలయం 2000 - 2001వ విద్యా సంవత్సరానికి సంబంధిం చిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కే. ఎన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. 25 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులం దరితో పాటు అలనాడు తమకు విద్యాభ్యాసం చేసిన గురువులను ఈ వేడుకకు ఆహ్వానించి వారికి శాలువాలు కప్పి ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. పాతికేళ్ళ అనంతరం ఒకే చోట కలిసిన పూర్వ విద్యార్థులందరూ గత విద్యార్థి దశలో అలనాటి చిన్ననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరు ఎక్కడ ఉంటున్నారో.. ఎవరు ఏయే స్థాయిలో ఉన్నారో.. అలాగే తమ కుటుంబాల గురించి ఒకరికొకరు తెలియజేసుకున్నారు. ఇక పై ప్రతి ఏడాదికి ఒక్కసారి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని, ఒకరికొకరు కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. పూర్వ విద్యార్థులందరం ఒక కుటుంబంగా కలిసి మెలిసి ఉండాలని తీర్మానించుకున్నారు.

## ఓసీపీ-2 లో 673 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయడానికి టెండర్లు

**-రూ.465.63 కోట్ల నిధులు కేటాయింపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో 673 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ(మట్టి) తీయడానికి యాజమాన్యం టెండర్లు పిలిచింది. ఓసీపీ-2 ప్రాజెక్ట్ మూత పడుతుంది అనే క్రమంలో జీఎం నరేంద్ర సుధాకరరావు ప్రత్యేక చొరవతో 88 ఎకరాల భూసేకరణ చేశారు. దీంతో ఈ ప్రాజెక్టు కు 10 సంవత్సరాల మహర్దశ పట్టిందని చెప్పవచ్చు. ఈ 88 ఎకరాల భూమిలో 2500 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తో పాటు 130 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఈ క్రమంలో మొదటి విడతలో 9 వందల లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయడానికి టెండర్లు పిలిచారు. దీనికి గాను రూ.465.63 కోట్ల నిధులు కేటాయించింది. కాగా ఈ నెల 29వ తేదీ లోగా కాంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయవచ్చు. ఇక 3 సంవత్సరాలలో ఈ ఓబీ తీయవలసి ఉంటుంది. ఈ ఓబీ తీస్తే 90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. నూతన టెండర్ పనులు అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## నేషనల్ హైవే రోడ్డుకు 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ

**-ఓసీపీ-2 డంప్ నుంచి భారీ వాహనాల ద్వారా తరలింపు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




వరంగల్-మంచిర్యాల నేషనల్ హైవే రోడ్డుకు సింగరేణి ఓబీ(మట్టి)ని తరలిస్తున్నారు. మంథని మండలం గుంజపడుగు, పుట్టపాక నుంచి ఆదివారంపేట నుంచి నవాబ్ పేట, లక్కారం మీదుగా ఈ రోడ్డు నిర్మాణం వరంగల్ వరకు జరుగుతుంది. దీనికి గాను 30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ ని ఇవ్వాలని నేషనల్ హైవే అథారిటీ ఇంజనీర్ మెగా కంపెనీ తరపున కోరినట్లు తెలిసింది. దీనికి గాను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాయల్టీ చెల్లించారు. అడ్రియాల గని పోచమ్మ టెంపుల్ వద్ద ఉన్న ఓసీపీ -2 ఓబీ కుప్ప నుంచి ఈ మట్టి ని భారీ టిప్పర్ల ద్వారా తీసుకెళ్తున్నారు.

## సింగరేణి లో ఫైనాన్స్ డిజిఎం బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కార్పొరేట్ లో ఫైనాన్స్ డిజిఎం గా పనిచేస్తున్న పుల్లూరు రాజేశ్వర్ ను భూపాలపల్లి డివిజన్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆర్ఎస్ కె ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని మారుతీ నగర్ లో ఆదివారం ఆర్ఎస్ కె స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు జరిగాయి. ఆర్ఎస్ కె ఆపన్నహస్తం ఫౌండర్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో మహిళలు గోరింటాకు సంబరాలలో పాల్గొన్నారు. ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు పండుగ నిర్వహించుకున్నారు.

## వైభవంగా బోనాల ఉత్సవం


**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రం లోని గౌడ సామాజిక వర్గం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు వైభవంగా జరిగాయి మహిళలు ఇంటింటి నుంచి బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో ఊరేగిం పుగా తరలివెళ్లి గ్రామ వెలుపల లో ఉన్న పోచమ్మ దేవతకు బోనాలను చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## పద్మశాలి సంఘం కార్య వర్గం ఎన్నిక

**సూర్య ఎలిగేడు**



మండల కేంద్రం లో ఆదివారం పద్మశాలి సంఘం ఎలిగేడు గ్రామ శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.మండల పద్మ శాలి సంఘం అధ్యక్షుడు మామిడాల రమేష్ అధ్యక్షతన ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ మేరకు పద్మశాలి సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు కోడూరి సత్య నారాయణ, ప్రధాన కార్య దర్శి గ్యాజంగి నాగరాజు, యువజన అధ్యక్షుడు గుండేటి మురళి, ప్రధాన కార్యదర్శి వంగ సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎం పి టి సి బూర్ల సత్య నారాయణ, బూర్ల వెంకట సత్యం,ఉసకోయిల భూపతి, కట్ల సత్యం, వెంగల్ దాసు రాజ మౌళి,భాస్కర్, బూర్ల రాజేశం, గుండేటి తిరుపతి, దూడం వీరేశం, సుంక శ్రీధర్, కోడూరి శ్రీనివాస్, సత్యం,కైలాసం, సుంకనపల్లి అంజయ్య,సుంక సంతోష్ లు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య సోషలిజం ద్వారానే సాధ్యం

**- రమేష్ పట్నాయక్, అఖిలభారత విద్యా పరిరక్షణ కమిటీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు**

**- రెండవ రోజు కొనసాగిన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు**

**సూర్య కొత్తపల్లి.......**

సామాజిక స్పృహ, విలువలతో కూడిన విద్య కేవలం సోషలిజం ద్వారానే సాధ్యమని, నేటి విద్యార్థి, యువత సోషలిస్టు సమాజ నిర్మాణంలో క్రియాశీలక భాగస్వాములు కావాలని అఖిలభారత విద్యా పరిరక్షణ కమిటీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర విద్య ,వైజ్ఞానిక శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి. "జాతీయత - దేశ భక్తి" అనే అంశాన్ని విద్యా పరిరక్షణ కమిటీ ఏ.పి రాష్ట్ర అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధించారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుల -జీవిత చరిత్ర"అనే క్లాసును పి.డి.ఎస్.యు. రాష్ట్ర మాజీ నాయకులు కొత్తపల్లి రవి బోధించారు. సమాజంలో జరిగే పరిణామాలన్నింటినీ మార్క్సిస్టు దృక్కోణంతో ఆలోచించాలని తెలిపారు. "నిర్మాణం - పని విధానం" అనే అంశాన్ని పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధిస్తూ విద్యార్థి ఉద్యమాల ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోదీ,




రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు భావి భారత పౌరులకు సామాజిక విలువలతో కూడిన విద్యను అందించకుండా అశాస్త్రీయ విద్యను అందిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలో మోదీ ప్రభుత్వం తన రాజకీయ అధికార పీఠాన్ని కాపాడుకునేందుకు విద్యార్థి, యువత మెదళ్లలో కుల, మత, మూఢత్వ విషతుల్య భావాలు చొప్పిస్తూ, సమాజంలోని ప్రజల ఐక్యతను, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన కనీస హక్కులను కాలరాస్తూ,ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారని తెలిపారు. నేటి విద్యార్థులకు ప్రజాస్వామ్యయుత సెక్యులర్ సమాజాన్ని అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు.మోదీ ప్రభుత్వ మతోన్మాద ఫాసిస్టు చర్యలను ప్రగతిశీల శక్తులు ఐక్య ఉద్యమాల ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలలి లు మాట్లాడుతూ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిని, బలోపేతాన్ని పూర్తిగా విస్మరిస్తున్నరన్నారు. ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీకి వత్తాసు పలుకుతూ, దేశంలోని నిరుపేదలకు ఇంజనీరింగ్, మెడిసిన్, శాస్త్రీయ విద్య అందకుండా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. కర్మ సిద్ధాంతాన్ని విద్యార్థుల్లో, యువతలో పెంచే విధంగా, భూత, పేతాత్మల ఉన్నాయని నమ్మించే కోర్సులను యూనివర్సిటీలల్లో ప్రవేశ పెట్టడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, నరేందర్, భాస్కర్, ఎర్ర అఖిల్ కుమార్, సహాయ కార్యదర్శులు సాయి, కర్క గణేష్, సురేష్, వెంకటేష్, రాకేష్, కోశాధికారి మహేందర్, రాష్ట్ర నాయకులు అంగిడి కుమార్, ఎల్.అనిల్,మునిగాల శివ, అజయ్, నాగరాజు, అషూర్, వి.కావ్య, పి.అనూప, దీక్షిత, హర్షవర్ధన్, గౌతమ్, హరీష్, నరేందర్, అశోక్, సీతారాం, బి.సాయి తదితరులు పాల్గొన్నారు.



# దొరసాని అనే అహంకారంతోనే దాడి

**- ము కా స జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ**

**సూర్య - కథలాపూర్**

దొరసాని అనే అహంకారంతోనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కావాలనే బిసిలపై దాడులు చేయిస్తు%శీ%దని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిసి నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అసభ్యకరమైన పదాలు వాడితే కేసులు పెట్టాలి కానీ దాడులు చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే ,ఆ రిజర్వేషన్ మా ఉద్యమం వల్లనే వచ్చిందని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు, ఎమ్మెల్సీ కవిత బిసి రిజర్వేషన్ పై ఎప్పుడు ఉద్యమం చేసిందో చెప్పాలని,నాడు తండ్రి కే సి ఆర్ తెలంగాణ ఉద్యమంను అడ్డం పెట్టుకొని తెలంగాణను ధ్వంసం చేస్తే,ఇపుడు కూతురు బిసిలను హైజాక్ చేయాలని చూస్తుందని అన్నారు.నీ తండ్రి ప్రభుత్వ హయంలో నేరెళ్లలో దళితులు ఇసుక లారీలను ఆపి ప్రశ్నిస్తే వారిని పోలీసులతో కొట్టించి సంసారానికి పనికిరాకుండా చేసిన నీ అన్న అప్పటి మంత్రి కే టీ ఆర్ పై ఎందుకు దాడి చేయించలేవని అన్నారు. మీ చేతుల నుండి ప్రభుత్వం పొగానే బిసిలు, బడుగు బలహీనవర్గాలకు గుర్తుకు వస్తున్నారా, నీ నక్క విన్యాసాలు తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, నీ సపోర్ట్ బిసిలకు అవసరం లేదని అన్నారు. ముందు నీ భర్త ఇంటి పేరును మార్చుకోని ప్రజల్లోకి రావాలని సూచించారు. ఈ దాడికి పాల్పడ్డ వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ము కా స నాయకులు సుధాకర్, శంకర్,రాజేష్, లింగారెడ్డి, వెలిచాల సత్య నారాయణ, తిరుపతి, గంగాధర్, రాజరెడ్డి తదితరులు ఉన్నారు.



## వీర్నపల్లి మహిళా సంఘాలతో అమ్మవార్లకు బోనాలు...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలలో బోనాలు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ డప్పు చప్పులతో డీజే పాటలతో ఆటపాటలతో అమ్మవార్లకు పోచమ్మకు ఎల్లమ్మకు పెద్దమ్మకు బోనాలు తీశారు. ఈ సందర్భంగా వివో పద్మ, మహిళా సంఘ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వం నుండి జీవనజ్యోతి వివో వడ్డీ లేకుండా రుణాలు వచ్చినందుకు వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంట బాగుండాలని బోనాలు తీశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో పద్మ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మల్లారపు అరుణ్ కుమార్, పిట్ల నాగరాజు ,సతీష్, రాజం, మహిళా సంఘ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి పెద్ద పీటవస్తుంది**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు లబ్ధిదారులైనటువంటి గుమ్మడి శంకరయ్య కు 25000 పోతారం లింబాద్రికి 25 వేల రూపాయల గల విలువ గల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్య రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశరాజు కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏఎంసి డైరెక్టర్ చంద్రమౌళి, గుమ్మడి రాయశం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సోషల్ మీడియా పై అవగాహన సదస్సు

**- ఎస్సై ఆవుల తిరుపతి**

**వీణవంక**

వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామంలో ఎస్సై గారు అక్కడి ప్రజలతో మాట్లాడుతూ,సోషల్ మీడి యాలో పరిచయ మైన వారిని నమ్మి పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి గారు ప్రజల కు విజ్ఞప్తి చేశారు. ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ అంటూ వాటిలో లక్షల రూపాయలు సంపాదించవచ్చని మాయమాటలు చెప్పి పెట్టుబడులు పెట్టిస్తారని తెలిపారు. అంద మైన ప్రొఫైల్స్ చూసి మో సపోవద్దన్నారు. తీయని మాటలు చెప్పి డబ్బులు దోచుకునే కుట్ర, కవ్వించే చాటింగ్ తో ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను పెట్టుబడుల విషయంలో అపరిచితులని నమ్మవద్దని కోరారు. ఇన్వెస్ట్మెంట్ విషయంలో జాగ్రత్త పడితే ఎలాంటి తప్పిదాలు జరగవు అన్నారు.

# సింగరేణి లో రూ.737 కోట్లతో...137 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో సోలార్ ప్లాంట్ (సౌర విద్యుత్) పై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ఇప్పటికే ప్రతి ఏరియాలలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ లు నిర్మాణం జరగడం ఉత్పత్తి ప్రారంభం అవ్వడం జరిగింది. మరోసారి పలు ఏరియాల్లో ఈ ప్లాంట్ లకు టెండర్లు పూర్తి చేసింది. సత్తుపల్లి డివిజన్ లో సుమారు 150 ఎకరాలలో రూ.179 కోట్లతో 32.5 మెగా వాట్ ప్లాంట్, జైపూర్ ఎస్టీపిపి ప్లాంట్ లో 180 ఎకరాలలో రూ.207 కోట్లతో 37.5 మెగావాట్ ప్లాంట్, ఆర్జీ-3(సెంటినరీ కాలనీ) ఏరియా లో 185 ఎకరాలలో రూ.204 కోట్లతో 37 మెగావాట్ల ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఆర్జీ-1(గోదావరిఖని)అయ్ మూతపడిన పాత పవర్ హౌజ్ లో 20 ఎకరాల్లో 5 మెగావాట్ల ప్లాంట్, భూపాలపల్లి లో 40 ఎకరాలలో 10 మెగావాట్ల ప్లాంట్, ఎల్లందు లో 60 ఎకరాల్లో 15 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు మొత్తం 30 మెగావాట్ల ప్లాంట్ లకు రూ.146 కోట్ల నిధులు కేటాయించారు.

# తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికునికి గాయాలు.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికునికి గాయాలైన సంఘటన మండలంలోని పెగడపల్లిలో చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం గీతా కార్మికుడు గోపగోని రాజమల్లు గౌడ్ తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. కాళ్లకు చేతులకు తలకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం పెద్ద పెళ్లికి తరలించినట్టు బాధితుని కుటుంబీకులు తెలిపారు.

## మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు**

**సూర్య, వేములవాడ:**



వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి దిష్టి కుంభం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారి దిష్టి కుటుంబం కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సభ్యులు, వేములవాడ పట్టణ ప్రజలు అందరూ సుఖ,సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ ఈ సంవత్సరం కూడా నా ఆధ్వర్యంలో ఆషాఢ మాసంలో మహాలక్ష్మి అమ్మవారికి దిష్టి కుంభం కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిసున్నానని అన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ తాటికొండ రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్, డాక్టర్ మద్ది సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శులు కటకం శ్రీను, కొమ్ము నటరాజ్, కోశాధికారి డాక్టర్ వెంకన్న, గుండా అశోక్, ఉపాధ్యక్షుడు ఉప్పలంచ సత్యనారాయణ, యాద సంతోష్, పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం అత్యవసర సమావేశం

**- సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర -అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్**

**సూర్య కరీంనగర్**

సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర శాఖ ఆదివారం రోజు కరీంనగర్ పట్టణంలో సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ అధ్యక్షన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ మాట్లాడుతూ...రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది గీతా కార్మికులం గీతావృత్తి పై ఆధార పడి జీవనం కొనసాగిస్తున్నమన్నారు. అట్టి కార్మికుల పొట్టగొడుతూ గీతావృత్తికి కళంకం ఏర్పడే విధంగా కొందరు దురాశ పరులు ప్రమాదకరమైన రసాయనాలతో కల్లు తయారు చేసి, అదే చెట్టుమీది కల్లుని అబద్దాలు చెప్పి కల్లుకున్న పేరును అమ్ముకొని సోమ్మజేసుకుంటున్నారని ఈ చర్యను సమావేశం తీవ్రంగా ఖండించిందని తెలిపారు. ఇందుకు బాధ్యులైన కల్తీకల్లు వ్యాపారులను కఠినంగా శిక్షించాలని ఈ సమావేశం తీర్మాణించిందని, చెట్టుమీది నుండి పడిపోయి అంగవైకల్యంగా చెందిన వారికి, చనిపోయిన వారికి చెల్లించవలసిన ఎక్స్



గ్రేషియాకు ప్రభుత్వం ప్రకటనలే తప్ప నిధులు విడుదల చేయడం లేదని, ఎన్నోమార్లు ప్రభుత్వనికి ఈ విషయంగా వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం స్పందించడం లేదని, గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడకుంగా ఇస్తామన్న కాటమయ రక్షణ కవచాలు ఇంకా చాలా మందికి ఇవ్వనే లేదన్నారు. ఊరూర గల్లీగల్లీక్ బెల్టు షాపులు పెట్టి చట్టవ్యతి రేకంగా ప్రభుత్వమే చీప్ లీక్కర్లు అమ్మడానికి మిక్కిలి నీతి బాహ్యమైన చర్య విచ్చల విడి మద్యం అమ్మతున్న కారణంగా ఆడవారిపైన అత్యాచారాలు జరుగుతున్నాయని, యువకులు తాగాబోదులుగా మారుతున్నారని, ఆరోగ్యాలు కోల్పోయి ఆసుపత్రుల పాలైతున్నారని, పెదకుటుంబాలు ఆర్థిక సంక్షోభాలు, ఆరోగ్య సమస్యలు ఎదుర్కోంటున్నారన్నారు. కనుక ఈ మూడు సమస్యల పైన కరీంనగర్ జిల్లా కలెక్టర్ ముందు పెద్ద ఎత్తున ధర్నాచేయబోతున్నామని రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ తెలిపారు. కల్తీకల్లును అరికట్టాలి, పర్యవేక్షణ చర్యలు పటిష్టంగా చేపట్టాలి, కల్తీకల్లు పేరుతో పల్లెల్లోని గీతా కార్మికులు వేధించవద్దని, చట్ట వ్యతిరేఖ బెల్టు షాపులు వెంటనే మూసి వేయాలని, పెండింగ్ ఎక్స్రేషియాకు వెంటనే సరిపోయినన్ని నిధులు విడుదల చేయాలని సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరగోని పెంట, సంధినూరి మల్లేశం గౌడ్, బిమ్మటి రాజమల్లు , బుర్ర పరాశురాం గౌడ్ , రాంశంకర్ గౌడ్, బుర్ర నర్సయ్య గౌడ్, పి.అంజనేయలు గౌడ్ ,బోడిగె పర్వారములు గౌడ్, అయిలయ్య గౌడ్, బి. రాజయ్య గౌడ్, దాసరిఐలన్న, బల్లాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**- ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్ర మంలో భాగంగా ఆదివారం మండలంలోని కోనేరుపల్లెలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సాంబయ్యపల్లెలో 10 లక్షలు రూపాయల ఎమ్మెల్యే నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండలాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి,కోనేరుపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కాసు వేణు గోపాల్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్



గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, అనుమల్ల సత్యం, పెద్ది రాజేందర్, బొడిగె తిరుపతి, కట్టెకోల లక్ష్మణ్, చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, ఉదారం వేణు, గజ్జెల అశోక్, లింగంపల్లి మల్లయ్య, కొత్తపల్లి కరుణాకర్, ఆవుల కనుకయ్య, జాడి రాజు , గొల్లె సంపత్, బండారి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**- కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు**

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండల కేంద్రంలో పాకనాటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున పోచమ్మ తల్లికి బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం సభ్యులు ప్రతి గడప నుండి బోనం నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య గ్రామ చౌరస్తాలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి, ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే అమ్మవారిగా చిగురుమామిడి పోచమ్మ తల్లికి ప్రత్యేకత ఉందన్నారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్తులో రెడ్డి సంఘం సభ్యులమంతా మరింత ఐక్యతతో మరెన్నో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని



తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి,కొత్త ఇంద్రారెడ్డి,పన్యాల సమ్మి రెడ్డి,కొలుగూరి వెంకట రమణారెడ్డి,పన్యాల రాజేశ్వర్ రెడ్డి,పన్యాల తిరుమల్ రెడ్డి,కొత్త మహిపాల్ రెడ్డి,కొమ్మూరి రవీందర్ రెడ్డి,భూపతి ప్రమీల, భూపతి నాగిరెడ్డి,పన్యాల భూపతిరెడ్డి,దోమ తిరుపతిరెడ్డి,దూళిమిట్ట నరసింహారెడ్డి,పన్యాల రాజిరెడ్డి,బైరీ దివాకర్ రెడ్డి, పన్యాల నాగిరెడ్డి,దూలిమిట్ట జైపాల్ రెడ్డి,పన్యాల శ్రీనివాసరెడ్డి,పన్యాల ప్రవీణ్ రెడ్డి,పన్యాల విగ్నేశ్వర్ రెడ్డి,పన్యాల దశమంతా రెడ్డి, పన్యాల రవీందర్ రేడ్డి,పన్యాల రాంరెడ్డి,పన్యాల రవీందర్ రెడ్డి,కొత్త వీరారెడ్డి,పన్యాల వెంకటరెడ్డి,పన్యాల శ్రీధర్ రెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి,పన్యాల శ్రీనివాస్ రెడ్డి,పన్యాల రమణారెడ్డి,పన్యాల సుధాకర్ రెడ్డి,భూపతి భాగ్యవ్వ, పన్యాల ప్రభాకర్ రెడ్డి,పన్యాల మధురమ్మ ,పన్యాల మోహన్ రెడ్డి,కమలమ్మ,భూపతి భూపతి రెడ్డి, పన్యాల శ్రీనివాస్ రెడ్డి,పన్యాల రమణారెడ్డి,భారీ ప్రభాకర్ రెడ్డి, పన్యల మహేందర్ రెడ్డి, పన్యాల జగన్ రెడ్డి,పన్యాల వాసుదేవ్ రెడ్డి,భూపతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రసన్న హరికృష్ణ సన్మానించిన కొత్తపల్లి బిజెపి నేతలు

**,సూర్య కొత్తపల్లి......**

కొత్తపల్లి పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు కొత్తపల్లి బిజెపి నేతలు సన్మానం నిర్వహించారు. సందర్భంగా వివిధ అంశాలను ప్రస్తావించిన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.



# కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**- సిఐటియు**

**సూర్య, హుజురాబాద్:**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో సిఐటియు కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, పంచాయతి కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని అన్నారు. పంచాయతి కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని అన్నారు. అనేక సంవత్సరాల నుండి పోరాడుతున్న కార్మికులకు, ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు కార్మికుల అకౌంట్లోకి నేరుగా చెల్లిస్తానని మాట ఇచ్చి ఇప్పటికి అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, సౌకర్యాలు కల్పించాలని, ఆన్ లైన్ లో పేర్లు నమోదు లేని కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలని, గతంలో కార్మికులకు ఇచ్చిన జీవోలను అమలు చేయాలని, అర్హులైన కార్మికులందరికి స్పెషల్ స్టేటస్ హెూదా కల్పించాలని, కాలయాపన చేయకుండా కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి వారి సమస్యలు పరిష్కరించాలని, లేనట్లయితే పంచాయతి కార్మికులను గ్రామస్థాయిలో ఐక్యం చేసి మరో సమ్మె పోరాటానికి సన్నద్ధం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శనిగరపు కొమురయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మహంకాళి కొమురయ్య, మండల నాయకులు తునికి సుధాకర్, లింగయ్య, మొగిలి, ఉమ్మడి శ్రీకాంత్, రాజు, మనక్క, సంపత్, నరేష్, నితిన్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజు చేరిన రిలే నిరాహార దీక్ష

**సూర్య, వీణవంక:**



వీణవంక మండలం కొండపాక మానేరు ఇసుక రీచ్ లో ఉపాధి కల్పించాలని కోరుతూ హిమ్మత్ నగర్ పద్మశాలి సంఘం గ్రామస్థులు నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. కొండపాక మానేరు నుంచి రెండు రీచ్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. కాగా లారీలకు పరదాలు కట్టే పనులు కొండపాక గ్రామస్థులు చేస్తున్నారు. కొండపాక రెవెన్యూ పరిధిలో హిమ్మత్ నగర్ గ్రామం ఉంటుందని, మాకు సైతం పరదాలు కట్టి ఉపాధి పొందే పనులలో అవకాశం కల్పించాలని గత కొద్ది రోజులుగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎవరు స్పందించడం లేదని, గ్రామస్థులు గ్రామ పంచాయతి కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని, లేనిచో అమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**-నాగిరెడ్డిపూర్ ఎల్లమ్మ దేవాలయం లో మంచినీటి బోర్ ప్రారంభోత్సవం**

**సూర్య గంగాధర**



గంగాధర మండలం నాగిరెడ్డి పూర్ గ్రామంలో ఎల్లమ్మ దేవాలయానికి బోర్వెల్ వేయించి నీటి సరఫరా అందించి హెూమ్ సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం గ్రామానికి వచ్చి ఎల్లమ్మ దేవాలయానికి వెళ్లి సందర్శించి నప్పుడు గ్రామస్తులు ఎల్లమ్మ దేవాలయానికి బోర్వెల్ కావాలని కోరగా వెంటనే బోర్వెల్ మంజూరు చేయించారు. గంగాధర మండల బిజెపి అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ కుల పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం దేవాలయానికి బోర్వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామం లోని ఎల్లమ్మ టెంపుల్ ను సందర్శించినప్పుడుబోర్వెల్ వేయిస్తానని, ఇచ్చిన ప్రకారం కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిధుల నుండి భక్తుల మంచినీటి సహాయార్థం బోర్ వేయించడం జరిగిందన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు బోర్వెల్ మంజూరు చేయించి, ప్రారంభం చేయించినందుకు మంత్రికి గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రజలు మరియు కుల పెద్దలు గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తావు మారిన.. తాను మారలే!

## - నాడు కరీంనగర్‌లో.. నేడు కాల్వ శ్రీరాంపూర్‌లో
## - ఏసీబీ వలలో పంచాయితీరాజ్ ఏఈ జగదీష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఒకసారి తప్పు చేస్తే ఇంకోసారి సరి చేసుకుంటారు. కానీ కొంతమంది అధికారుల తీరు అలా ఉండదు. కరీంనగర్ లో ఏసీబీ అధికారులు పట్టుకున్నా కానీ తీరు మారలే. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలంలో మళ్లీ ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. తావు మారిన తాను మారలేదు. ఇంతకు ఎవరా అధికారి అనుకుంటున్నారా... పి ఆర్ ఏఈ జగదీష్ . మండల కేంద్రంలో రహదారిపైనే కాంట్రాక్టర్ 90 వేల రూపాయలు సీసీ రోడ్డు పనుల బిల్లు కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఓదెల మండలం బాయమ్మ పల్లె గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కావేటి రాజు మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో ఇటీవల రూ 15 లక్షల రూపాయలతో ఆ గ్రామంలో సిసి రోడ్లు పనులు చేశారు. ఆ పనుల బిల్లుల కోసం ఏఈ జగదీష్ రూపాయలు 90,000 వేలు లంచం డిమాండ్ చేయడం జరిగింది. దీంతో





కాంట్రాక్టర్ కావేటి రాజు ఏసీబీ ని ఆశ్రయించాడు. ఏసీబీ అధికారులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన ఉన్న ప్రధాన రహదారిపై కాంట్రాక్టర్ కావేటి రాజు రూపాయలు 90,000 ఏఈ జగదీష్ కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. శ్రీరాంపూర్ నుండి పెద్ద పెల్లి ఈఈ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**- రెండోసారి పట్టుబడిన జగదీశ్...**

ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.90వేలు లం చం తీసుకొని ఏసీబీ అధికారులకు పట్టుబడిన పీఆర్ ఏఈ జగదీశ్.. గతంలో కూడా లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. జగదీశ్ లంచం తీ సుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడడం ఇది రెండోసారి. తొలిసారి 2017లో ఏఈ జగదీశ్ కరీంన గర్ పీఆర్ ఏఈగా పనిచేశారు. ఆ సమయంలో బొ మ్మకల్కు చెందిన సీసీ రోడ్డు పనుల విషయంలో ఒక కాంట్రాక్టర్ నుంచి రూ. 1.5 లక్షలు లంచం తీసుకుం టుండగా పట్టుబడ్డారు. శనివారం మళ్లీ రూ. 90 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. గతంలో ఓసారి పట్టుబడినా ఆయన తీరుమారలేదు. ఇది ఇలా ఉం డగా శనివారం సాయంత్రం వరకూ కరీంనగర్లోని భాగ్యనగర్ లో గల జగదీశ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. జగదీశ్ బంధువులు,ఆయన ఆస్తులపై విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# ఆ షాపింగ్ మాల్‌లో ఆఫర్ల పేరిట "మోసం"

## - ధర తక్కువ, భారీ డిస్కౌంట్లు అంటూ వినియోగదారులకు ఎర
## - కొనుగోలుకు వెళ్లినవారికి నాసిరకం దుస్తుల విక్రయం
## - మోసపోయామని గ్రహించి వెళితే కష్టమర్లపై దౌర్జన్యం
## - జగిత్యాలలో వివాదాస్పదం అవుతున్న ఓ షాపింగ్ మాల్ నిర్వాహకుల తీరు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

షాపింగ్ మాల్ లలో కష్టమర్ల ఆకర్షణకు హంగులు, ఆర్భాటాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు అందులో విక్రయిస్తున్న దుస్థులు మాత్రం నాసి రకంగా వుంటున్నాయి. భారీ డిస్కౌంట్లను నమ్మి వినియోగదారులు షాపింగ్ మాల్ లలో కొనుగోలు చేస్తే దుస్థుల నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ విధంగా షాపింగ్ మాల్ లలో జరుగుతున్న మోసాలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక కష్టమర్లు లబోధిబోమంటూ షాపింగ్ మాల్ లలో షాపింగ్ అంటేనే జంకుతున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ షాపింగ్ మాల్ నిర్వహకుల తీరు వివాదాస్పదం అవుతుందని ఆ షాపింగ్ మాల్ కు వెళ్లి మోసపోయిన పలువురు కష్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధర తక్కువ, భారీ డిస్కౌంట్లు అంటూ విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్న ఆ షాపింగ్ మాల్ యాజమాన్యం వారి ప్రచారాన్ని నమ్మి వెళ్లే కష్టమర్లకు చాలా వరకు నాసిరకం దుస్థులు అంటగడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటికి వెళ్లి తాము కొనుగోలు చేసిన చీరెలు, డ్రెస్సులు ఇతర దుస్తులను పరిశీలిస్తే నాణ్యత అంతంత మాత్రమే ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిని షాపింగ్ మాల్ కు మళ్లీ తీసుకువెలితే అందులో సిబ్బంది కష్టమర్లను భయభ్రా ంతులకు గురి చేస్తూ



మహిళలు అని కూడా చూడకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని కష్టమర్లు వాపోతున్నారు. ఆఫర్లకు ఆకర్షితులవుతున్న కష్టమర్లు ముఖ్యంగా మహిళలు ఈ షాపింగ్ మాల్ లో దుస్థులు ఎగబడి మరీ కొనుగోలు చేస్తే వాటి నాణ్యత చూసి ఆందోళనకు గురవుతున్నారు. జగిత్యాలలోని ఓ ప్రభుత్వ కళాశాలలో పని చేసే మహిళా ఉద్యోగి భారీ డిస్కౌంట్లు ఉన్నాయని జరుగుతున్న ప్రచారాన్ని చూసి ఆ షాపింగ్ మాల్ కు చీరలు కొనుగోలు చేయడానికి వెళితే తాను సెలెక్ట్ చేసుకున్న చీరెలకు రంధ్రాలు పడి ఉండటాన్ని గమనించి అక్కడ అంతా "మోసం" అని గ్రహించి కొనుగోలు చేయకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కు చెందిన ఓ గృహిణి ఇటీవల చీరెలు కొనుగోలు చేసి ఇంటికి వచ్చి చూడగా అందులో బ్లౌజ్ లేనట్టు గుర్తించి ఆదివారం ఆ షాపింగ్ మాల్ కు చీరెను తీసుకువెళ్లి సిబ్బందికి చూపించగా ఆ షాపింగ్ మాల్ లో రెండు గంటలపాటు వేచి చూసేలా వ్యవహరించి చివరికి గృహిణిపై బెదిరింపులకు పాల్పడ్డారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇలా నిత్యం ఆ షాపింగ్ మాల్ లో వినియోగదాం ులకు, యాజమాన్యానికి ఘర్షణ జరుగడం నిత్యకృత్యంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. భారీ డిస్కౌంట్లు, ఆఫర్ల పేరిట కష్టవ ర్లకు కుచ్చు టోపీ పెడుతున్న షాపింగ్ మాల్ లలో కష్టమర్లు కొనుగోలు చేయడం నిలిపివేసి వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయాలు జిల్లాలో వ్యక్తం అవుతున్నాయి.పోచమ్మ బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం

# ప్రమాదవాశత్తు గోడ జారీ కిందపడి గ్రామ పంచాయతీ సిబ్బంది మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రమాదవశత్తు గుడి గోడ ఎక్కుతుండగా జారి క్రింద పడిమృతి చెందిన సంఘటన తారుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్ ఐ వెంకటేష్ వివరాల ప్రకారం మండలంలోని తారుపల్లి గ్రామంలో ని గ్రామపంచాయతీ సిబ్బంది గా పని చేస్తున్న ఆమిదాల సమ్మయ్య (58) అను వ్యక్తి ఆ గ్రామంలో జరిగే వారసంత లో భాగంగా బల్బు అమర్చుట కొరకు, గుడి గోడ ఎక్కుతుండగా, ప్రమాదవశత్తు గోడ జారీ కింద పడడంతో, సమ్మయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులైన మృతుని భార్య ఆమిదాల సారమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.





# ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో ఆదివారం పోచమ్మ బోనాలు వైభవంగా జరిగాయి. మహిళలు ఇంటింటి నుంచి బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో ఊరేగింపుగా తరలి వచ్చి పట్టణంలోని పోచమ్మ వాడలోని పోచమ్మ తల్లికి మొక్కు లు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో రూ.737 కోట్లతో...137 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు

**సూర్య సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో సోలార్ ప్లాంట్ (సౌర విద్యుత్) పై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ఇప్పటికే ప్రతి ఏరియాలలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ లు నిర్మాణం జరగడం ఉత్పత్తి ప్రారంభం అవ్వడం జరిగింది. మరోసారి పలు ఏరియాల్లో ఈ ప్లాంట్ లకు టెండర్లు పూర్తి చేసింది. సత్తుపల్లి డివిజన్ లో సుమారు 150 ఎకరాలలో రూ.179 కోట్లతో 32.5 మెగా వాట్ ప్లాంట్, జైపూర్ ఎస్టీపిపి ప్లాంట్ లో 180 ఎకరాలలో రూ.207 కోట్లతో 37.5 మెగావాట్ ప్లాంట్, ఆర్జీ-3(సెంటినరీ కాలనీ) ఏరియా లో 185 ఎకరాలలో రూ.204 కోట్లతో 37 మెగావాట్ల ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఆర్జీ-1(గోదావరిఖని)అయ్ మూతపడిన పాత పవర్ హౌజ్ లో 20 ఎకరాల్లో 5 మెగావాట్ల ప్లాంట్, భూపాలపల్లి లో 40 ఎకరాలలో 10 మెగావాట్ల ప్లాంట్, ఎల్లందు లో 60 ఎకరాల్లో 15 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు మొత్తం 30 మెగావాట్ల ప్లాంట్ లకు రూ.146 కోట్ల నిధులు కేటాయించారు.

# రాజన్న ఆలయంలో పలు విభాగాల తనిఖీ

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ గోశాలలో అభివృద్ధి పనులను, శ్రీ బద్దీ పోచమ్మ టెంపుల్, భీమేశ్వరసదన్ వసతి గృహాలను ఈఓ రాదా బాయి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో పని చేసే సిబ్బందికి సూచనలు చేస్తూ, సమయ పాలన పాటించాలని, భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి అని సూచించారు. భక్తులకు ఇబ్బంది కలిగితే సంబంధింత ఉద్యోగులపై చర్యలు తీసుకొంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# దేశంలో స్వేచ్ఛా వాయువుని ప్రసాదించిన మహనీయుడు డా. బి. ఆర్ అంబేద్కర్.

## - టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు సంజీవరాజు, రవిందర్ రావు

**సూర్య జగిత్యాల**

దేశ ప్రజలకు స్వేచ్ఛాస్వతంత్రాలను ప్రసాదించి దేశంలోని అనేక సమస్యలకు పరిష్కారాన్ని చూపిన మహనీయుడు ప్రపంచ మేధావి డా. బి. ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు ద్యావర సంజీవరాజు, మెన్నేని రవిందర్ రావు లు అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు సంజీవరాజు, రవీందర్ రావు లు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. డా బాబాసాహెబ్ అంబేద్కర్ భూమిని జాతీయం చేయాలి అని చెప్పారనీ, అందరికి ఓటు హక్కు కల్పించిన, ఆనాటి కులాల సమాజంలో మహిళలకు స్వతంత్ర హక్కుల ప్రదాత అని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, కార్మిక హక్కుల ప్రధాత ఇలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుండా మనిషికి స్వేచ్ఛ జీవిగా బ్రతికేవారు కాదన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి పరిమితం కాదని, భారత దేశం లో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా.బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని రచించలేకపోయేవారన్నారు. ప్రపంచ మేధావి అయినా డా.బాబాసాహెబ్ అంబెద్కర్ 18 డిగ్రీలు చదివి, ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం సస్యశ్యామలంగా ఉంది అని కొనియాడారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలిపారు. డా. బాబాసాహెబ్ అంబెద్కర్ పీపుల్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి నేటికి 80 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఆ సంస్థ ముఖ్య ఉదేశ్యం తెలియజేసారు. 1945న పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించాడు. 'పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ యొక్క లక్ష్యం కేవలం విద్యను ఇవ్వడమే కాదు, మేధో, నైతిక , సామాజిక ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించే పద్ధతి. నేడు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ మహారాష్ట్రలోని ప్రీమియర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఒకటి, నాణ్యమైన విద్యను అందించే సేవను అందించడానికి కట్టుబడి ఉంది. సమాజం పట్ల తన నిబద్ధతను కొనసాగించడానికి విద్య, శిక్షణ, పరిశోధనల ద్వారా గ్రామీణ ప్రజానీకానికి సామాజిక పరివర్తన అభ్యున్నతి కోసం సమాజం తన దృక్పథంతో పనిచేస్తోంది, అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేస్తుంది, తద్వారా వారు వారి కలలను వాస్తవంలోకి మార్చగలరు. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ టీమ్ స్పిరిట్తో, అంకితభావంతో, చిత్తశుద్ధితో, ఉత్సాహంతో మనల్ని, సమాజాన్ని మొత్తంగా నిర్మించు కోవడానికి అధిక అర్హత కలిగిన అధ్యాపకుల బృందం సహాయంతో పని చేస్తోంది.



పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అవసరమైన దానికంటే ఎక్కువ ఇవ్వడం, నిర్వచించిన నిబంధనలకు మించి రాణించడం, అన్ని అంచనాలకు మించి విజయం సాధించడంపై నమ్మకం ఉంచుతుంది. జీవితకాలంలో మేధో వికాసాన్ని కొనసాగించడానికి, మారుతున్న సమాజ అవసరాలకు దోహదపడేలా విద్య శిక్షణ సాధనాలను విద్యార్థులు అందించారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ 12 విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలను నడుపుతోంది, వీటిలో 6 ముంబై విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయి, 5 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాత్వాడా విశ్వవిద్యాలయానికి ఒకటి పూణే విశ్వవిద్యాలయానికి విశ్వవిద్యాలయ విద్యను అందిస్తున్నాయి. 30,000 మంది విద్యార్థులు వీరిలో 15 వేలకు పైగా అండర్ ప్రివిజెడ్ తరగతులకు చెందినవారు. ఇవి కాకుండా, సొసైటీ అనేక ఉన్నత పాఠశాలలు, డిప్లొమా ఇన్స్టిట్యూట్స్ మరియు హాస్టళ్ళను నడుపుతుంది. సాధారణంగా పేద ప్రజలకు విద్యను అందించడానికి ముఖ్యంగా భారతీయ జనాభాలోని ఎస్సీ, ఎస్టీ ఓబిసి బలహీనమైన వర్గాలకు సొసైటీ ఒక శక్తివంతమైన మర్రి చెట్టులా వ్యాపించింది, అనేక రకాల విద్యాసంస్థలు దాని లో ఉన్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్ల శ్యామ్, ద్యావర సంజీవరాజు, మేనేని రవిందర్ రావు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణికుంట శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రాగం రమేష్, పిప్పరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముదా లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణకుమార్, మాకు రాజలింగం, దూడ జీవన్, ఎండి ఆజం.చుక్క జనార్ధన్, ఖాజా నాయీమోద్దీన్, మాణిక్యం గంగాధర్, ఎస్.ప్రవీణ్, తక్కళ్ళ దేవయ్య, ఎడిటర్, నక్క విజయ్, పులి నర్సయ్య, బయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్, జవ్వాజి శంకరయ్య, మద్దెల ఆనందరాజు, పల్లె రవి,కమలాకర్, లక్ష్మీరాజాం సంకె మహేష్, దాసరి లచ్చన్న, బొల్లం ప్రభాకర్,తూమ్ వెంకటేష్, బొట్ల విజయ్ రతన్,తోట జగన్, నర్ర రాజేందర్.

---

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

### - గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం - మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

### - ఎస్సై క్రాంతి కుమార్

**సూర్య, ఇల్లందకుంట**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం సిరిసేడు లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ప్రెస్ చేయొద్దని దానితో బ్యాంకులో ఉన్న డబ్బులు కట్ అవుతుందని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.. యువత జలసాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు గమనిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఒకసారి గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడితే బంధుమిత్రుల ద్వారా అప్పులు చేస్తూ చివరికి లోన్ ఆప్స్ ద్వారా అప్పులు చేసి, బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పెట్టుబడి పెట్టి డబ్బులు రాక చివరికి చేసిన అప్పులు చెల్లింపు చేయలేక లోన్ అప్ నిర్వాహకులు పెట్టే టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. మైనర్లకి వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని ఎవరైనా తల్లిదండ్రుల ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



---

# అట్టహాసంగా అల్ఫోర్స్ "రివయాత్".

### - సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులకు ఉపశమనం

### - అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి



**సూర్య రామడుగు**

సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపకరిస్తాయని ముఖ్యంగా వారు ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రామడుగు మండలం వివిధ గ్రామాల్లో దేశరాజు పల్లి గ్రామ సమీపంలోని వసుధ ఫంక్షన్ హాల్ లో వేడుక మందిరంలో అట్టహాసంగా అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల రివయాత్ కార్యక్రమం చేపట్టారు. సరస్వతి మాత విగ్రహానికి నరేందర్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని శోభయమానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన



కల్పించాలనివాటిలో పాల్గొనేందుకు తగిన ప్రోత్సాహ కాలను అందించాలని తెలిపారు. నేటి పోటీ ప్రపం చంలో విద్యార్థులు ఎదుర్కొనటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడానికి తప్పనిసరిగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సంస్కృతి సాంప్రదాయం పరిరక్షించడమే కాకుండా దేశ కళల ఔన్నత్యాన్ని ఇతరులకు చాటి చెప్పవచ్చని వారు అభిప్రాయపడ్డారు. సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యా ప్రణాళికలో ప్రత్యేకత ఇవ్వాలని తద్వారా విద్యార్థులకు చదువుకునేందుకు ఆసక్తి పెంపొందించుకుంటారని అభిప్రాయపడ్డారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక ప్రదర్శనలు మరియు నాటికలు ఆలోచింపచేసాయి. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇటీవల కాలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడిన ఐఐటి నీటి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీ ఎన్ఐటి, ఐఐఐటీ, మెడికల్ కళాశాలల్లో సీట్లు సాధించిన సాధించబోయే విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.